# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్

సమయం : 2½ గ ం॥

విద్యార్థి పేరు : ........................ విషయం : తెలుగు

రోల్ నెంబర్ : ........................ తరగతి : 8వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర- I | వి.ప్ర- II | వి.ప్ర- III | వి.ప్ర- IV | వి.ప్ర- V | వి.ప్ర- VI | వి.ప్ర- VII | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

---

## I. ఈ కింది పద్యమును విని, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానములు చెప్పండి.

ఎండన్ మ్రగ్గితి రాకటం ఒడితిరింకేలా విలంబింపగా
రండోబాలకులార! చలిగుడువన్ రమ్య స్థలం బిక్కడీ
దండన్ లేగలు నీరు ద్రావి యిరవందం బచ్చికల్ మేయుతుం
దండంబై విహరించుచుండగ నమంద ప్రీతిభక్షితమే

1. పై పద్యంలోని మాటలు ఎవరు ఎవరితో అన్నారు?
2. గోపాలురు చల్ది తినడానికి ఎలాంటి స్థలం ఎంచుకున్నారు?
3. గోపబాలరు ఎందుకు అలసిపోయారు?
4. రమ్య స్థలం అంటే అర్థం ఏమిటి?
5. నీవు వెళ్లిన పెళ్ళి విందులో ఏఏ పదార్థాలు ఉన్నాయి?

## II. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. కింది పద్యాన్ని చదివి భావాన్ని రాయండి.

గర్గుడను భక్తుడొకరుడు
దుర్గారాధనము చెక్కుదొసగుల బడుచున్
దుర్గాటివిలో జేయని
రర్గళగతి దన్ను జూచి యాయంబికయున్

2. ఈ కింది పేరాను చదివి ఏదైన మూడు ప్రశ్నలు తయారు చేయండి.

"ఏమండీ తాతగారు! ఈ ఊరి నిండా గాడిదలేనా" చిట్టెమ్మ తాతగారితో ఎక్కసములాడింది. ఆ మాటలు విని పంతులు గారు "అవునమ్మా నీవన్నమాట నిజమే. ఈఊరి నిండాగాడిదలే. ఇవి చాలనట్టు అప్పుడప్పుడు ఈ గాడిదలను చూడడానికి పొరుగూరి గాడిదలు కూడా వస్తుంటవి" అన్నాడు. చిట్టెమ్మ కూడా నవ్వింది - ఇది ఛలోక్తి.

1. ..........................................................................................
2. ..........................................................................................
3. ..........................................................................................

3. కింది పేరాను చదివి అందులోని ప్రకృతి, వికృతి, సంధికార్యం, సమాసం పదాలు గుర్తించి రాయండి.

రాణి సంతానం కోసం చేయని నోము, మొక్కని దైవమూలేదు. ఆవిడ కాశీ నుండి గంగాజలం తెచ్చి రామేశ్వరానికి నోచింది. రామేశ్వరం నుండి సముద్రపు ఇసుకతెచ్చి కాశీకి

నోచింది. నాగప్రతిష్ఠ చేసింది. రావి చెట్టుకూ, వేప చెట్టుకూ పెళ్ళి చేయించింది. పసిపిల్లల తల్లులకు పాలు పోయించింది. పసి పిల్లలకు ఉయ్యాలలు, ఉగ్గుగిన్నెలూ దానం చేసింది.

1. ప్రకృతి - వికృతి

   ..........................................

2. సంధికార్యం

   ............................................

3. సమాస పదం, విగ్రహ వాక్యం

   ..........................................

## III. క్రింది ప్రశ్నలకు సమాధానాలు ఆలోచించి రాయండి.

**అ. ఈ క్రింది ప్రశ్నలలో ఏవైనా మూడింటికి సమాధానాలు రాయండి.**

1. పుణ్యశాలి ఎలా ఉండాలి.?
2. మతిహీనుడు పాఠం ద్వారా కవి చెప్పదల్చిన నీతి ఏమి?
3. బెజ్జమహాదేవి శివునికి చాలా రకాల సేవలు చేసింది కదా! మీ అమ్మ మీకు ఎలాంటి సేవలు చేసింది.?
4. నీకు తెలిసిన ఒక హాస్య సన్నివేశం గురించి రాయండి.
5. లూయిబ్రెయిల్ అంధుల లిపి నిర్మాతగా పేరుగాంచారు కదా! మరి ఇలా మంచి పేరు తెచ్చుకోవడానికి మీరు ఏఏ మంచి పనులు చేస్తారో రాయండి.?

**ఆ. ఈ క్రింది ప్రశ్నలలో ఏవైనా రెండింటికి సమాధానాలు రాయండి.**

1. మతిహీనుడు పాఠ్యా సారాంశాన్ని సొంత మాటల్లో రాయండి.
2. కవల పిల్లల జానపద కథ విన్నారు కదా! మీకు తెలిసిన ఒక నీతి కథను సొంత మాటల్లో రాయండి.
3. ‘‘సుభాషిత రత్నాలు’’ పాఠ్యాంశం ద్వారా మీరు గ్రహించిన మంచి విషయాలు రాయండి.

## IV. ఈ కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

**1. అదే అర్థం వచ్చే రెండు పర్యాయ పదాలు రాయండి.**

అ. సఖులు    ఆ. వదనం    ఇ. చీకటి

**2. క్రింది పదానికి వేరు వేరు అర్థాలు వచ్చే రెండు పదాలు రాయండి.**

అ. పుండరీకము    ఆ. అంబ    ఇ. కరం

**3. క్రింది పదాలకు అర్థాలు తెలిపి, సొంత వాక్యాలు రాయండి.**

అ. మస్తకం ..............................................................................

ఆ. పొరుగూరు ........................................................................

ఇ. సంకేతం ..........................................................................

## V. ఈ క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక దానికి సమాధానం రాయండి.

1. మూడు తరాల రచయితకు, ఆయన భార్యకు మధ్య జరిగిన విషయాన్ని సంభాషణ రూపంలో రాయండి.
2. ఈ కింది పదాలను ఉపయోగించి ఒక కథ రాయండి. "రాముడు, అడవి, కోనేరు, ధనము, దైవము, వేట".
3. గోప బాలకులు చల్దులారగించినప్పుడు కూర్చున్న విధానాన్ని బొమ్మగీసి రంగులు వేయండి.

## VI. క్రింది వానిలో ఏదేని ఒక ప్రశ్నకు సమాధానం రాయండి. చెప్పండి.

1. సుభాషిత రత్నాలలో నీకు నచ్చిన పద్యమేది? అది ఎందుకు నచ్చిందో చెప్పండి / రాయండి.
2. మూడు తరాల పాఠంలో సుశీల పాటలు పాడి మంచి పేరు తెచ్చుకుంది. మీరు కూడా ఏఏ మంచి పనులు చేసి పేరు తెచ్చుకుంటారు?
3. వివేకమే కళాకృషికి బీజం కదా! మీ తరగతిలో వివేకవంతులైన స్నేహితుల మంచి లక్షణాల గురించి చెప్పండి.

## VII. ఈ క్రింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

**అ. కింది పదాలను విడదీసి సంధి పేరు రాయండి.**

అ. శతాబ్దం ఆ. జీవితాంతం ఇ. కవీంద్రుడు

**ఆ. క్రింది వానికి సమాసం రాసి, విగ్రహ వాక్యం రాయండి.**

అ. మూడుతరాలు ఆ. చదువు సంధ్యలు ఇ. రమ్యస్థలం

**ఇ. క్రింది వాక్యాలలో ఏ అలంకారం ఉందో గుర్తించి రాయండి.**

అ. ఆమె ఒక తరంలా నడచిపోతుంది.?

ఆ. నాకొక వరంలా వస్తు విచ్చిపోతుంది.

ఇ. ఆమె నాపాలిట బాలవిజ్ఞాన సర్వస్వం.